

Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం, 18 ఆగష్టు 2024

పేజీలు: 04


## అన్నా చెల్లెళ్ల అనుబంధానికి
# ప్రతీక రక్షాబంధన్..

రాజంపేట, ఆగస్టు 17, సూర్య మేజర్ న్యూస్



శ్రీ శారద శిశు మందిర్ లో శనివారం చిన్నారులు పాఠశాల లోని విద్యార్థులకు రాఖీలు కట్టినారు. ప్రతి సోదరుడు, మహిళా సోదరీమణులకు చేయూతనందించేందుకు ప్రతి సోదరుడు కృషి చేయాలన్నారు. ఆత్మీయుల మధ్య ఐకమత్యానికి పరస్పర చిహ్నంగా రాఖీ పండుగ జరుపుకోవాలని ప్రధానోపాధ్యాయులు పండరీనాథ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఎస్ ప్రభాకర్, సుస్మిత, నవ్య, నిఖిత, స్వప్న, రేణుక, స్నేహిత, మానస, సుమలత పాలుగొన్నారు.

# ఎడపల్లి మండల బంద్ ప్రశాంతం.

ఎడపల్లి, ఆగస్టు 17, సూర్య మేజర్ న్యూస్



ఎడపల్లి మండల కేంద్రంలో హిందూ వాహిని ఆధ్వర్యంలో శనివారం వ్యాపారస్తులు, దుకాణాల సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ., బంగ్లాదేశ్ లోని హిందువులపై జరిగిన మరణహోమం ఖండిస్తూ, అక్కడున్న హిందూ బంధువులను రక్షించాలని ఎడపల్లి మండలం సంపూర్ణ బంద్ పాటించారని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు కందగట్ల రామచందర్, మల్లెపూల శ్రీనివాస్, చేతన్, దయానంద్ గౌడ్, బబ్లు, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో పోలీస్ స్టేషన్



(వివరాలు లోపలి పేజీలో....)

# అర్హులకు పోడు పట్టాలు అందించేందుకు పటిష్టమైన కార్యాచరణ.

## వీడియో కాన్ఫరెన్స్ లో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

కామారెడ్డి బ్యూరో
సూర్య మేజర్ న్యూస్, ఆగస్టు 17



అర్హులైన వారికి పోడు పట్టాలు అందించేందుకు పటిష్ట కార్యచరణ ప్రణాళికలను తయారుచేసి అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి అనసూయ (సీతక్క) తో కలిసి పోడు భూములపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఆఫీస్ సన్మానం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రాష్ట్రంలో అటవీ భూముల విస్తీర్ణం ఆర్ వో ఎఫ్ ఆర్ చట్టం జారీ చేసినప్పుడు భూముల పట్టాలు పెండింగ్లో ఉన్న దరఖాస్తులు మొదలగు వివ రాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉన్నతాధికారులకు వివరించారు. 13 డిసెంబర్ 2005 నాటికి సాగు చేస్తున్న గిరిజనులు లేదా 13 డిసెం బర్ 25 నాటికి సాగు చేస్తున్న గిరిజనులు నాటి నుండి మూడు తరాల పాటు సాగుచేసిన గిరిజన ఇతరులు పోడు భూముల పట్టా పంపిన అర్హులని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు రెండు లక్షల 30 వేల 735 మంది హరులని గుర్తించిన వారికి ఆరు లక్షల 69,676 ఎకరాల అటవీ భూమి పట్టాల పంపిణీ చేశామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ., రాష్ట్రంలో ఇప్పటి వరకు ఆమోదించిన ఆర్వో ఎఫ్ఆర్ దరఖాస్తుల పట్టాలు లబ్ధిదారునికి చేరాయు లేదో నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు పంపిణీ చేసిన పోడు పట్టాల వివరాలు పెండింగ్లో ఉన్న దరఖాస్తులు ప్రస్తుత క్షేత్రస్థాయిలో సాగు తున్న అటవీ భూముల వివరాలతో కూడిన నివేదిక అటవీశాఖ గిరిజన శాఖ రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా రూపొందించి సమర్పించాలని మంత్రి ఆదేశించారు. పోడు భూముల పట్టా కోసం పెండింగ్లో ఉన్న దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అర్హత ఉంటే వారికి పట్టా పంపిణీకి చర్యలు తీసుకోవాలని సదరు దరఖాస్తులను తిరస్కరించే పక్షంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేస్తూ నివేదిక అందించాలని తెలిపారు. చట్టం ప్రకారం గతం నుంచి సాగు చేసుకుంటున్నా అటవీ భూములకు మాత్రమే పట్టాలు అందించాలని కొత్తగా రాష్ట్రంలో అటవీ భూమి కూడా సాగు చేయడానికి వీలులేదని అటవీ భూముల సంరక్షణకు అటవీశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పగటిబంది చర్యలు తీసుకోవాలని ఎక్కడ నూతన అక్రమనలు జరగడానికి వీలులేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు సంపూర్ణ అవగా హన కల్పించాలని తెలంగాణ రాష్ట్ర గిరిజనులకు ఆదివాసీలకు మాత్రమే పట్టాలు మంజూరు చేయాలని వలస పట్టాలు మంజూరు చేయాలని వలస వచ్చిన నూతన అట అటవీ ప్రాంతంలో చెట్లు నరికి వేత చేయాలని చూస్తే కఠినంగా వ్యవహరించాలని

2

# రుణమాఫీ కాలేదని రైతుల ఆందోళన..

## బ్యాంకు ఎదుట నిరసన రోడ్డుపై బైఠాయింపు.

ఆర్మూర్ ప్రతినిధి, ఆగస్టు 17, సూర్య మేజర్ న్యూస్

రుణమాఫీ పై మాట తప్పిన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలంటూ రైతులు రోడ్డెక్కారు. ఆర్మూర్ నియోజకవర్గ పరిధి లోని ఆలూరు మండల కేంద్రంలో శనివారం రైతులు ఆందోళనకు దిగారు. బ్యాంకు ఎదుట నిరసన వ్యక్తం చేసి రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఆలూరు మండల పరిధిలోని ఐదు గ్రామాలకు కలిపి 2500 మంది అర్హులైన రైతులు ఉండగా కేవలం 500 మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని అన్నారు. మరో రెండు వేల మంది రైతులకు రుణమాఫీ కాకపోవడంతో ఆందోళన బాట పట్టారు. అయితే బ్యాంకు అధికారుల తప్పుడు నివేదిక కారణంగానే రుణమాఫీ జరగలేదని రైతులు ఆరోపించారు. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. దీంతో ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి ఆలూరు గ్రామాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. అనంతరం బ్యాంక్ అధికారుల వివరణ కోరారు. బ్యాంక్ అధికారులు అర్హులైన రైతులకు సంబంధించిన పూర్తి సమాచారం ప్రభుత్వానికి అందజేయాలని చర్చించారు. అనంతరం బ్యాంక్ సీనియర్ మేనేజర్ గంగ ప్రసాద్ మాట్లాడుతూ మూడు విడతల్లో రెండు లక్షల రుణమాఫీ జరిగిందన్నారు. మిగతా రైతులకు సంబంధించిన లిస్టును సరిచేసి ప్రభుత్వానికి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్ఐసి ద్వారా రైతుల డాటా పరిశీలించి రుణమాఫీ చేస్తారని ఆయన వివరణ ఇచ్చారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు.



## అర్హులకు పోడు పట్టాలు అందించేందుకు పటిష్టమైన కార్యాచరణ.

( మొదటి పేజీ తరువాయి )

మంత్రి పేర్కొన్నారు..

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ., గిరిజ నులకు అటవీశాఖ వ్యతిరేకం అనే భావన తొలగించే విధంగా పనిచేయాలని అన్నారు. కొత్తగా అడవుల నరికివేత జరగకుండా అటవీశాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అటవీ భూము లు చెట్ల నరికివేత వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేయాలని మంత్రి తెలిపారు. అటవీ భూము ల్లో స్మగ్లింగ్ జరగకుండా పక్కా నిగా ఏర్పాటు కావా లని మంత్రి ఆదేశించారు. పెండింగ్ పోడు భూముల పట్టా దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని సూచించారు. అందజేయాలని తెలిపారు .అటవీ భూముల అనుమతుల కారణంగా గిరిజన ఆదివాస ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలలో ఇబ్బం దులు ఎదురవుతున్నాయని రోడ్డు సౌకర్యం తాగునీరు ఆసుపత్రి వంటి మౌలిక వసతుల కల్పనకు పనుల పనులకు అటవీ శాఖ అనుమతులు త్వరగా వచ్చేలా




అధికారులు ప్రత్యేక శ్రద్ధతో ఫాలో అప్ చేయాలని మంత్రి ఆదేశించారు. పట్టాలు మంజూరు చేసిన పోడు భూములలో రైతులు జీడి మామిడి తోటలు మొదలగు లాభదాయక పంటలు సాగు చేసేలా రైతు లకు అవసరమైన సహకారాలు సూచనలు అందించాలని మంత్రి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అటవీశాఖ అధికారి భోగా నికిత, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రజిత, కామారెడ్డి ఆర్డీవో రంగనాథరావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో పోలీస్ స్టేషన్



మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, ఆగస్టు 17



నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభం ఎప్పుడో.....?

మాక్లూర్ పోలీస్ స్టేషన్ శిథిలావస్థకు చేరింది. కొన్ని ఏళ్ళ నిర్మించిన భవనం కావడంతో పోలీస్ స్టేషన్ పైకప్పు పెచ్చులుడి పడుతుంది. దీంతో ఏ సమయం లో పెచ్చులు ఊడతాయో, ఎప్పుడు పైకప్పు కూలు తోందో తెలియక పోలీసులు తమ ప్రాణాలు అరచేతి లో పెట్టుకొని ఉద్యోగం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం కూడా వర్షాకాలంలో పోలీస్ స్టేషన్ అంత కూడా వర్షం నీటితో కారుతోంది.దీంతో స్టేషన్ సంబంధి చిన పలు రికార్డులు కూడా తడిసి ముద్దయిన సంద ర్భాలు కూడా లేక పోలేదు.ప్రజలకు రక్షణ కల్పించే రక్షక భటులకు రక్షణ లేకుంటే ఎలా ఉంటుందని స్టేషన్ కి వచ్చే పిర్యాదుదారులు వాపోయారు. సుమారు 50 లక్షల రూపాయలతో మండల కేంద్రం లో గల దాస్ నగర్ లో నూతనంగా పోలీస్ స్టేషన్ నిర్మించారు. నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయి. మిగతా కొన్ని పనులను పూర్తి చేసి స్టేషన్ ప్రారంభో త్సవమే తరువాయి. ఇదిలా వుండగా జిల్లా అది కారులు నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం చేయడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావడం లేదు. స్థానికంగా పోలీసులు ఎదుర్కొంటున్న సమస్యలు తొలగి పోవాలంటే తక్షణమే నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం చేస్తే పోలీసుల సమస్యలు తీరినట్లే.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మత్తుమందుల నియంత్రణపై అవగాహన కార్యక్రమం

కామారెడ్డి అర్బన్
సూర్య మేజర్ న్యూస్, ఆగస్టు 17

కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో డి ఎస్ పి సోమానాథం, విద్యార్థిని విద్యార్థులకు గంజాయి మరియు ఇతర మత్తు మందులు కలుగ చేసే నష్టం పై పూర్తిగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సిఐ, ఎస్ ఐ రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే కిష్టయ్య, ఎన్ సి సి అధికారి లెఫ్ట్ నెంట్ డాక్టర్ ఏ సుధాకర్, ఎన్ స్ ఎస్ అధికారి డాక్టర్ జి చంద్రశేఖర్ గౌడ్, అధ్యాపకులు డాక్టర్ డినకర్, శ్రీవల్లి, ఎన్ రాములు, డాక్టర్ పి రాజగంభీర్ రావు, డాక్టర్ వెంకటేశ్వర్లు, శ్రీలత, మానస, ఎన్ సి సి, ఎన్ స్ స్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.





## వైద్యుల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి

భిక్కనూర్, ఆగస్టు 17 సూర్య మేజర్ న్యూస్



దేశంలో వైద్యుల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉందని, జిల్లా ఆర్ఎంపి పి ఎం పి వైద్యుల అధ్యక్షుడు డాక్టర్ సత్యనారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కలకత్తాలో వైద్యురాలపై చేసి హత్య చేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఒకరోజు బందులో భాగంగా ఆర్.ఎం.పి పి.ఎం.పి డాక్టర్లు తమ వైద్యశాలలను మూసివేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ సత్య నారాయణ మాట్లాడుతూ డాక్టర్లపై ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా దాడులు పెరిగిపోయాయని, ప్రతిదానికి వైద్యులపై దాడులు చేయడం అమానుషమని వైద్యులపై దాడులు చేస్తే కఠినంగా శిక్షించే చట్టాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు విట్టల్ రెడ్డి, సుదర్శన్, గంగాధర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జడ్పీటీసీ.

నాగిరెడ్డి పేట్, ఆగస్టు 17, సూర్య మేజర్ న్యూస్

నాగిరెడ్డిపేట్ మండలంలోని జలాల్ పూర్ గ్రామానికి చెందిన రైతు చిట్కుల పోచయ్య శుక్రవారం ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందినందున రైతు కుటుంబాన్ని శనివారం మాజీ జడ్పీటీసి మనోహర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకునేలా అన్ని చర్యలు తీసుకుంటామని మృతుని కుటుంబానికి హామీ ఇచ్చా రు. అనంతరం ఆయన ఆత్మ కూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కమలయ్య శనివారం అనా రోగ్యం కారణంగా మృతి చెందడంతో మృతుని కుటుం బాన్ని పరామర్శించి ఆయన అంత క్రియల్లో పాల్గొన్నారు.



## పాల్వాయి పాపన్న జయంతిని ఘనంగా జరుపుకోవాలి

ఆర్మూర్ ప్రతినిధి, ఆగస్టు 17 సూర్య మేజర్ న్యూస్.

గౌడ కులస్తుల ఆశ జ్యోతి, మార్గ దర్శకుడు సర్దార్ పాల్వాయి పాపన్న జయంతిని ఘనంగా జరుపుకోవాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లింగాగౌడ్ పిలుపు నిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18 వ తేదీ ఆదివారం రోజు పాల్వాయి పాపన్న జయంతిని అధికారికంగా జరపడానికి నిర్ణయించిన సందర్భంగా విలే కరులతో మాట్లాడారు. పార్టీలకతీతంగా అందరూ ఒకే వేదిక పైకి రావాలని కోరారు. ఐకమత్యంతో కలిసిమెలిసి తమ హక్కుల సాధన కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి గౌడ కులస్తులు రుణపడి ఉ ంటారని వారు పేర్కొన్నారు. ఈ సమాజంలో జనార్దన్ గౌడ్, రాజేందర్ గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## కస్తూర్బా గాంధీ విద్యాలయంలో పోలీసుల కళాబృందం కార్యక్రమం

**మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, ఆగస్టు 17**

మాచారెడ్డి మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం నందు పోలీసుల కళాబృందం కార్యక్రమం నిర్వహించినట్లు కళాబృందం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీసుల కళాబృందం యొక్క కార్యక్రమాలు షీ టీం హ్యూమన్ ట్రాఫిక్ సైబర్ క్రైమ్ రోడ్ సేఫ్టీ బాల్య వివాహాలు మానవ అక్రమ రవాణా నిర్మూలన మరియు డ్రగ్స్ మత్తు పదార్థాలు గురించి విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించినదని పోలీస్





కళాబృందం నాయకులు తెలిపారు. షీ టీం నెంబర్ 871268 6094 సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాలు చేయవలెనని చెబుతూ అత్యవసర పరిస్థితుల టోల్ ఫ్రీ నెంబర్స్ 100,108,1930, 181 లా విలువలు తెలపనైనది ఈ కార్యక్రమానికి కళాబృందం సభ్యులు, షీ టీం సిబ్బంది, ఏ హెచ్ టి యు, సఖి, భరోసా, సిబ్బంది మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రవీంద్ర మోహన్ ఆధ్వర్యంలో......
## ఓపి సేవలు నిలిపి మద్దతు తెలిపిన వైద్య సిబ్బంది.

**ఎల్లారెడ్డి, ఆగస్ట్ 17, సూర్య మేజర్ న్యూస్**





ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సూపరిండెంట్ డాక్టర్ రవీంద్ర మోహన్ ఆధ్వర్యంలో మద్దతుగా వైద్య సిబ్బంది శనివారం గంట ఓపి వైద్య సేవలు నిలిపి వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కలకత్తా ఆర్జీ కార్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో మహిళ పీజీ వైద్యురాలిపై జరిగిన అత్యాచార హత్యలు ఐఎంఏ కామారెడ్డి యూనిట్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు . అదేవిధంగా ఎల్లారెడ్డి పట్టణంలో ఉన్న ఆర్.ఎం.పి, పీఎంపీ డాక్టర్లు సైతం వైద్య సేవలు నిలిపివేసి మద్దతు ప్రకటించారు.

## కాంగ్రెస్ గూండాలు దాడి చేయడం హేయమైన చర్య

**సదాశివనగర్, ఆగస్టు 17, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు క్యాంప్ ఆఫీస్ పై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం హేమమైన చర్యని బారాస సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, రామారెడ్డి మాజీ ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి, రామారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు కాలాలి సాయ గౌడ్ ఖండించారు. శనివారం సాయంత్రం మాట్లాడుతూ., గత పది ఏళ్లుగా ప్రశాంతత ఉన్న రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పట్టుమని పది నెలలు కాకముందే గుండా రాజ్యం తేవాలని చూడడం సిగ్గుచేటని వారు విమర్శించారు.



కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్రంలో కూడా అధికారం కోసం హైదరాబాదులో అమాయక ప్రజల ప్రాణాలు తీసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయా అన్నారు. రైతు రుణమాఫీ చేసే చేతగాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హరీష్ రావు రాజీనామా చేయాలని డిమాండ్ చేసే నైతిక హక్కు లేదన్నారు. రాష్ట్రంలో కేవలం 30 శాతం మంది కూడా రుణమాఫీ కాలేదని వారు ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ముందు రుణమాఫీ చేయడానికి ప్రయత్నించాలని సూచించారు. రైతులకు రుణమాఫీ చేసే చేతగాని దద్దమ్మ పార్టీ ఎమ్మెల్యేలు క్యాంపు కార్యాలయం పై దాడి చేయడం మంచిది కాదన్నారు.. అసలు కాంగ్రెస్ పార్టీలో పదవుల కోసం ఏర్పడ్డ విభేదాలే ఈ దాడులకు కారణమని అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రజా పాలన అంటూ గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ రౌడీ రాజ్యం నడిపించడానికి ప్రయత్నిస్తే బారాసా కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాలభైరవ స్వామి దేవాలయ మాజీ చైర్మన్ గంజి సతీష్ గుప్తా, మద్దికుంట మాజీ ఎంపీటీసీ రాజేందర్, లింబాద్రి నాయక్ గ్రామ అధ్యక్షుడు గొలుసుల లింగం తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటను పరిశీలించిన వ్యవసాయ విస్తరణ అధికారి.

**రాజంపేట, ఆగస్టు 17, సూర్య మేజర్ న్యూస్**



రాజంపేట మండలం పెద్దయిపల్లి గ్రామంలో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటను వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్ పరిశీలించారు. ఎక్కువ గాలి వేగంతో కురిసిన వర్షానికి మొక్కజొన్న వేర్లు బయటకు వచ్చి పడిపోవడం జరిగిందని రైతులకు తెలియజేశారు. నీరు ఎక్కువగా ఉన్నచోట మురుగు కాలువలు ఏర్పాటు చేసుకొని పంటలు నీటి ప్రవాహం నుండి కాపాడుకోవాలని కార్యక్రమంలో తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో రైతులు బోయినీ నర్సింలు, నవీన్ కుమార్, ప్రశాంత్ కుమార్, డీలర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ను హత్య చేసిన
## నిందితులను కఠినంగా శిక్షించాలి.

### ఆర్మూర్ లో ఐఎంఏ ఆధ్వర్యంలో నిరసన.

**ఆర్మూర్ ప్రతినిధి, ఆగస్టు 17 సూర్య మేజర్ న్యూస్**

అతి క్రూరంగా మహిళ డాక్టర్ పై అత్యాచారం హత్య పై ఆర్మూర్ ఐఎంఏ ఆధ్వర్యంలో శనివారం నిరసన వ్యక్తం చేశారు. కలకత్తా లో ట్రైనింగ్ డాక్టర్ పై జరిపిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు రెండు నిమిషాల మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ., కలకత్తా లో వైద్యురాలిపై జరిగిన ఘటన పట్ల తీవ్రంగా ఖండించారు. ప్రాణాలను కాపాడే డాక్టర్లపై ఇలాంటి ఘటనలకు పాల్పడడం దారుణం అన్నారు. సమాజంలో నుండి ఇలాంటి మానవ మృగాలను ఏరి పారేయాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిందితులను కాపాడే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. ప్రభుత్వ ఇన్స్టిట్యూషన్ లో ఇలాంటి ఘటనలు జరిగితే ప్రైవేట్ డాక్టర్ల పరిస్థితి ఏంటని వారు ప్రశ్నించారు. వెంటనే నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు, మహిళ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఆర్మూర్ బంద్ ప్రశాంతం..

### బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

**ఆర్మూర్ ప్రతినిధి**
**ఆగస్టు 17, సూర్య మేజర్ న్యూస్**

బంగ్లాదేశ్ లో హిందువులపై జరిగిన దాడులకు నిరసనగా శనివారం నిర్వహించిన ఆర్మూర్ బంద్ ప్రశాంతంగా ముగిసింది. సర్వ సమాజ్ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ కార్యక్రమంలో బిజెపి, బిజెవైఎం, బజరంగ్దళ్ తదితర పార్టీలు బంద్ లో పాల్గొన్నాయి. ఉదయం నుండి వ్యాపార సంస్థల యజమానులు, ప్రైవేట్ విద్యా సంస్థలు మద్దతు ప్రకటిస్తూ స్వచ్ఛందంగా బంద్ పాటించారు. పెట్రోల్ పంపులు సినిమా థియేటర్లు మూసి ఉంచారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లోని హిందువులపై దాడులు జరగడం బాధాకరమన్నారు. దాడుల్లో అమరులైన హిందువులకు నివాళులర్పించారు. బంగ్లాదేశ్ లో జరుగు




తున్న దాడుల పట్ల ఐక్యరాజ్యసమితి స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్మూర్ పోలీసులు గట్టి భద్రత ఏర్పాట్లు చేశారు. ఎలాంటి పవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. సిఐ రవికుమార్ పర్యవేక్షణలో ఎస్సైలు గంగాధర్, అశోక్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# బిక్కనూర్ బంద్ విజయవంతం..

బిక్కనూర్, ఆగస్టు 17, సూర్య మెజార్ న్యూస్



బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ శనివారం హిందూ ఐక్యవేదిక, శ్రీరామ దండు ఆధ్వర్యంలో నిర్వహించిన బంధు విజయవంతమైంది. ఈ మేరకు పట్టణంలోని అన్ని వ్యాపార వాణిజ్య సముదాయాలను, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను స్వచ్ఛందంగా మూసివేశారు. అత్యవసర ఆస్పత్రులు, మెడికల్ షాపులు మినహా బందులో పట్టణ వ్యాపారస్తులు శ్రీరామ దండు సభ్యులకు సహకరించి బందు నిర్వహించారు. పెట్రోల్ బంకులు మద్యం దుకాణాలు సాయంత్రం వరకు మూసి ఉంచారు. ఈ సందర్భంగా హిందూ ఐక్యవేదిక సభ్యులు మాట్లాడుతూ బంగ్లాదేశ్ దేశంలో హిందువుల ఇండ్లలో చొరబడి ముష్కర మూకలు హత్యలు చేస్తూ, హిందువుల ఆలయాలను ధ్వంసం చేస్తున్నారని, అక్కడ హిందువులకు రక్షణ కల్పించి వారిని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక సభ్యులు గొల్ల రమేష్, సాయి చరణ్, ,క్రాంతి,,పబ్బ కిరణ్, లింగాల రాజబాబు గౌడ్, ఆటో సత్యం, ధీరజ్ చిన్ను పెద్ద ఎత్తున సభ్యులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్....

- పక్క సమాచారం మేరకు రైడ్ చేసి పట్టుకున్న స్పెషల్ అధికారులు
- పట్టుబడిన వాళ్లందరూ ప్రముఖులే

పిట్లం, ఆగస్టు 17, సూర్య మేజర్ న్యూస్



పిట్లం మండల కేంద్రంలో పేకాట ఆడుతున్నారన్న పక్క సమాచారం మేరకు శుక్రవారం రాత్రి జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆదేశాల మేరకు రైడింగ్ నిర్వహించి పేకాట ఆడుతున్న 9 మందిని పట్టుకున్నారు. ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో పిట్లం మండల కేంద్రంలోని బాలాజీ రైస్ మిల్లులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు రైడింగ్ చేసి 9 మందిని పట్టుకొని పిట్లం పోలీసులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. వీరి నుండి ఐదు కార్లు, ఒక బుల్లెట్ వాహనం, 10 మొబైల్ ఫోన్లు, 2,04,290 రూపాయల నగదును సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం వీరిని పిట్లం పోలీసులకు అప్పగించారు.

## డెంగ్యూ బాధితునికి సకాలంలో

# ప్లేట్ లెట్స్ అందజేసిన సంతోష్ రెడ్డి.

- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు.

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, ఆగస్టు 17

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం ధర్మరావుపేట గ్రామానికి చెందిన సంతోష్ రెడ్డి హైదరాబాదులోని యశోద వైద్యశాలలో డెంగ్యూ వ్యాధితో చికిత్స పొందుతున్న సతీష్ (48) కి అత్యవసరంగా ఓ పాజిటివ్ ప్లేట్ లెట్స్ ను సకాలంలో అందజేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ., డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుందని, వారికి సకాలంలో ప్లేట్ లెట్స్ అందజేస్తే వారి ప్రాణాలను కాపాడవచ్చునని, అందుకోసం రక్తదాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. 43వ సారి రక్తదానం చేసి ప్రాణదాత గా నిలిచిన సంతోష్ రెడ్డి కి ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్న ల తరఫున అభినందనలు తెలియజేశారు.



# మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన వినయ్ రెడ్డి.





ఆర్మూర్ ప్రతినిధి, ఆగస్టు 17 సూర్య మేజర్ న్యూస్

ఆర్మూర్ నియోజకవర్గంలోని అంకాపూర్ గ్రామం లో, ఆలూర్ మండలాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి, జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ మారా చంద్రమోహన్ తో కలిసి శనివారం పరామర్శించారు. ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ గ్రామంలో ఇటీవలే రోడ్డు ప్రమాదం చెందిన బొజ్జ రాజు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన బట్టు గంగాధర్ కుటుంబాన్ని పరామర్శించి రెండు లక్షల 50 వేల ఎల్ఓసి చెక్కులను అందజేశారు. అదేవిధంగా కీసారి రాజేశ్వర్ మాతృమూర్తి అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే భాజం సృజన్ నానమ్మ గుండెపోటుతో మరణించగా కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మిర్దాపల్లి గ్రామంలో పొట్టోళ్ల నడిపి గంగారం అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబాలను పరామర్శించారు. గ్రామానికి చెందిన సౌడ గంగారం అనారోగ్యంతో మృతి చెందారు. మిర్దపల్లి మాజీ సర్పంచ్ దండు నారాయణ తల్లి మృతి చెందగా కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వెంట అంకాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు పెర్కెట్ రంగారెడ్డి, నారాయణరెడ్డి, అమృతరావ్, గడ్డం అనంత్, మోహన్, గడ్డం సర్పారెడ్డి, ఎంపీ గంగారెడ్డి, మిర్దాపల్లి కి చెందిన నిజాంసాగర్ కెనాల్ మాజీ లిఫ్ట్ చైర్మన్ యాల్ల సాయి రెడ్డి, ఇంద్రుడు, మోర్తాడ్ భోజ రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు దుస్తులు పంపిణీ

మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, ఆగస్టు 17



మండలంలోని గంగరమంద గ్రామ ప్రాథమిక పాఠ శాలలో శనివారం విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో తల్లిదండ్రుల సమావే శం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు దుస్తుల ను పంపిణీ చేశారు. పాఠశాల కమిటీ చైర్మన్ పాల్గొని సుమా 22 మంది విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి విద్యార్థుల సంఖ్యను పెంచి మెరుగైన విద్యను అందించేందుకు గ్రామస్తుల యొక్క సహకారం అవసరమని నిర్ణయించారు. పాఠశాలను మరింత అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసుంధర, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యురాలి మృతి పట్ల నివాళులు అర్పించిన కరాటే పోర్స్ సభ్యులు



**బిక్కనూర్, ఆగస్టు 17 సూర్యా మేజర్ న్యూస్:** పశ్చిమ బెంగాల్లోని కలకత్తాలో వైద్యురాలిని అత్యాచారం చేసి హత్య చేసిన నిందుతులను కఠినంగా శిక్షించాలని కరాటే పోర్స్ సభ్యులు శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం మండల కేంద్రంలోని స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద మృతి చెందిన వైద్యురాలి చిత్రపటానికి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి ఆమె ఆత్మకు శాంతి కలగాలని, నిందితులను వెంటనే శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కరాటే ఫోర్స్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్

కామారెడ్డి, ఆగష్టు 17, సూర్య మేజర్ న్యూస్



కామారెడ్డి జిల్లా కేంద్రంలో భారీ వర్షం కురిసిన ప్రాంతాలను మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి శనివారం పరిశీలించారు. శుక్రవారం సాయంత్రం కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో భారీ వర్షం కారణంగా జేపీఎన్ రోడ్, హౌజింగ్ బోర్డు కాలనీ, బతుకమ్మ కుంట ప్రాంతాలలో రోడ్లపై నీరు నిలవడంతో మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. పలు ప్రాంతాల్లో ఇండ్లలోకి వర్షపు నీరు రావడంతో ఆ ఇంటి యజమానులతో కలిసి మాట్లాడారు. వాహన రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా నీటి నిల్వ ఉండకుండా చూడాలన్నారు. డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా చేయాలని పలువురు కోరగా వెంటనే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందు ప్రియా మున్సిపల్ అధికారులకు తెలిపారు. వర్షం నీరు ఇళ్లలోకి, దుకాణ సముదాయాల్లోకి రాకుండా చూడాలని, అధికారులు తదనుగుణంగా చర్యలు చేపట్టాలని, రహదారులపై నీరు నిల్వ ఉండకుండా, డ్రైనేజీ నీరు నిలువకుండా చూసుకోవాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.